

మే 15 వరకు ఇంటర్న్‌షిప్

ఎచ్చెర్ల, ఫిబ్రవరి 19: అంబేడ్కర్ యూనివర్సిటీ అనుబంధ డిగ్రీ కళాశాలల్లో చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఆరో సెమిస్టర్‌లో భాగంగా మే 15 వరకు ఇంటర్న్‌షిప్ జరుగుతున్నట్టు వర్సిటీ పరీక్షల విభాగం డీన్ ఎస్.ఉదయ భాస్కర్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. 5,440 మంది విద్యార్థులు వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో, విద్యాలయాల్లో, మరో 4వేల మంది వర్చువల్ విధానంలో ఇంటర్న్‌షిప్ చేస్తున్నారన్నారు. విద్యార్థుల ప్రతిభ ఆధారంగా అధికారులు మార్కులు కేటాయిస్తారని తెలిపారు. అలాగే డిగ్రీ 3వ సెమిస్టర్ పరీక్షల పేపర్ల మూల్యాంకనం మరో మూడు రోజుల్లో పూర్తవుతుందన్నారు.

కాపర్ చోరులు

- పొలాల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు మాయం
- అందులో రాగి వైరును పట్టుకుపోతున్న వైనం
- ప్రాణాంతకమని తెలిసినా బరితెగింపు
- ముఠాగా ఏర్పడి యథేచ్ఛగా దొంగతనాలు



- ఏడాది కిందట లావేరు మండలంలో వరుసగా దొంగలు రెచ్చిపోయారు. పొలాల్లో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను టార్గెట్ చేసి.. వాటిలో ఉన్న రాగిని దొంగిలించారు. దీనిపై పోలీసులు దృష్టిపెట్టినా ఫలితం లేకపోయింది.
- గతేడాది మందస మండలం భిన్నళ మదనాపురంలోని పొలాల్లో విద్యుత్ మోటార్లు చోరీకి గురయ్యాయి. మార్పు మధుసూదనరావు, మల్ల కృష్ణమూర్తి, మార్పు నాగేశ్వరరావుకు చెందిన మోటార్లు పొలాల్లో ఉండగా.. దొంగలు ఎత్తుకుపోయినట్టు పోలీసులకు ఫిర్యాదు అందింది.
- కొద్దిరోజుల కిందట రణస్థలం మండలం గోశాంలో సైతం అర్ధరాత్రి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను కిందకు దించారు. అందులోని విలువైన కాపర్‌ను దొంగిలించే ప్రయత్నం చేశారు. ఇంతలో రైతుల అలజడి గమనించి ట్రాన్స్‌ఫార్మర్‌ను అక్కడే వదిలేసి వెళ్లిపోయారు.



- ఈ నెల 15న రణస్థలం మండలం రావాడ పంచాయతీ ఉప్పువలస పొలాల్లో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లలో విలువైన రాగి లోహం చోరీకి గురైంది. గుర్తుతెలియని వ్యక్తులు అర్ధరాత్రి ట్రాన్స్‌ఫార్మర్లకు విద్యుత్ కనెక్షన్లు తొలగించి అందులో ఉన్న రాగి వైరును అపహరించుకుపోయారు. ట్రాన్స్‌ఫార్మర్లను సమీపంలోని బావిలో పడేశారు.

(రణస్థలం)

...ఇలా పొలాల్లో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, మోటార్లు చోరీకి గురవుతున్నాయి. ఏటా రబీలో పంట పొలాలకు సాగునీరు అందించేందుకు రైతులు మోటార్లు అమర్చుతుంటారు. అర్ధరాత్రి పొలాల్లో దొంగలు చొరబడి వాటిని అపహరిస్తున్నారు. విద్యుత్ వైర్లను తొలగించి.. అందులో కాపర్(రాగి) దొంగిలించి విక్రయిస్తున్నారు. చీకట్లో విద్యుత్ వైర్లను కట్ చేయడం ప్రాణాంతకమని తెలిసినా వెనక్కి తగ్గడం లేదు. ప్రస్తుతం వ్యవసాయానికి తొమ్మిది గంటలు మాత్రమే విద్యుత్ సరఫరా ఉంటోంది. అది కూడా రెండు విడతలుగా అందిస్తున్నారు. దీంతో రైతులు విద్యుత్ లేని సమయాల్లోనే పొలాల్లో ఉంటూ.. చోరీలకు పాల్పడుతున్నట్టు తెలుస్తోంది. జిల్లావ్యాప్తంగా పదుల సంఖ్యలో దొంగతనాలు జరిగినా.. కొన్నే వెలుగులోకి వస్తున్నాయి. ప్రధానంగా దుండగులు పొల్లాలోని పాత ట్రాన్స్‌ఫార్మర్లను టార్గెట్ చేస్తున్నారు. పదేళ్ల కిందట అమర్చిన ట్రాన్స్‌ఫార్మర్లు అయితే అందులో సుమారు 14కిలోల కాపర్ వస్తుంది. మార్కెట్‌లో కిలో కాపర్ ధర రూ.2,500 పలుకుతోంది. దీంతో ఒక్కో ట్రాన్స్‌ఫార్మర్‌లో కాపర్ చోరీ చేస్తే రూ.30వేలకు పైగా లబ్ధి పొందుతున్నారు. ఈ కాపర్‌ను బరంపూర్, కటక్, జైపూర్ వంటి ప్రాంతాలకు తీసుకెళ్లి విక్రయిస్తున్నారు. చోరీల నుంచి కాపర్ కొనుగోలు చేసే వ్యాపారుల వరకూ ఒక ముఠా నడుస్తున్నట్టు తెలుస్తోంది.

రైతులకు ఇబ్బందులే

సాధారణంగా 25కేవీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ విలువ రూ.4 లక్షలు ఉంటుంది. దానిలో కాపర్ విలువ రూ.70వేల వరకూ ఉంటుంది. కాపర్ చోరీ అవుతుండడంతో దానికన్నా తక్కువ ధరకు లభించే అల్యూమినియాన్ని విద్యుత్‌శాఖ అధికారులు ట్రాన్స్ ఫార్మర్లలో అమర్చుతున్నారు. కాగా.. ట్రాన్స్‌ఫార్మర్లు చోరీ కారణంగా రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు. దొంగలు విద్యుత్ వైర్లను ప్రమాదకరంగా కట్‌చేసి అలానే వదిలేస్తుండడంతో రైతులు పొర పాటున వాటిని తాకితే ప్రమాదాలు తప్పవు. అలాగే పదుల సంఖ్యలో రైతులు డబ్బులు వేసుకొని ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసుకున్న పరిస్థితులు జిల్లాలో ఉన్నాయి. ఒక్కో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకు రైతు సబ్సిడీ పోను రూ.80వేల వరకూ కట్టాల్సి వస్తోంది. ట్రాన్స్‌ఫార్మర్లు చోరీకి గురైతే సాగునీటి ఇబ్బందులతో పాటు తమపై అదనపు భారం పడుతోందని రైతులు ఆవేదన చెందుతున్నారు. దీనిపై పోలీస్ శాఖ ప్రత్యేకంగా దృష్టి సారించాలని కోరుతున్నారు.

ప్రమాదాలకు అవకాశం

పొలాల్లో వ్యవసాయ బోర్లకు సంబంధించి ట్రాన్స్‌ఫార్మర్లు దొంగిలించడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. చోరీకి గురైన ట్రాన్స్‌ఫార్మర్ స్థానంలో కొత్తది అమర్చేసరికి రోజులు పడతాయి. ఇంతలో పంటలు పూర్తిగా ఎండిపోతాయి. మరోవైపు విద్యుత్ వైర్లను కత్తిరించడంతో ప్రమాదాలు కూడా జరిగే అవకాశం ఉంది. పోలీసులు నిఘా పెంచి కాపర్ చోరీలకు పాల్పడుతున్న వారిని అరెస్టు చేయాలి.

- ఎం.సూర్యనారాయణ, రైతు, ఉప్పువలస

ట్రాన్స్‌ఫార్మర్లకు రక్షణ ఏదీ?

అధికారులు, ప్రజాప్రతినిధులకు ఎన్నో విన్నపాలు ఇస్తే కానీ పొలాల్లో ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయడం లేదు. అటువంటి ట్రాన్స్‌ఫార్మర్లకు రక్షణ లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది. కాపర్ కోసం మా ఉపాధిని దెబ్బతీస్తున్నారు. ప్రస్తుతం ఎండలు ముదరడంతో పంటలకు సాగునీరు అవసరం. ఇటువంటి సమయంలోనే దొంగతనాలకు పాల్పడడం బాధాకరం.

- నౌడగల సోములు, రైతు, ఉప్పువలస




టెక్కలిలో ర్యాలీ చేస్తున్న పాత్రికేయులు

'ఆంధ్రజ్యోతి' ఫొటోగ్రాఫర్‌పై దాడి అమానుషం

- వైసీపీ మూకల తీరుపై నిరసనలు

టెక్కలి, ఫిబ్రవరి 19: అనంతపురం జిల్లా రాప్తాడులో ఆదివారం వైసీపీ నిర్వహించిన సిద్ధం బహిరంగ సభలో 'ఆంధ్రజ్యోతి' ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై దాడి అమానుషమని పాత్రికేయులు పేర్కొన్నారు. వైసీపీ మూకల తీరును వ్యతిరేకిస్తూ జిల్లాలో సోమవారం నిరసనలు, ర్యాలీలు చేపట్టారు. టెక్కలిలో అంబేడ్కర్ కూడలి వద్ద నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. పాత్రికేయులకు, ఫొటోగ్రాఫర్లకు రక్షణ కల్పించాలంటూ తహసీల్దార్ మురళీకృష్ణకు వినతిపత్రాన్ని అందజేశారు. ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు కూన సుదర్శనరావు మాట్లాడుతూ రాష్ట్రంలో పత్రికా స్వేచ్ఛను హరించే విధంగా వైసీపీ నాయకులు పాత్రికేయులపై దాడులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీకృష్ణపై దాడికి పాల్పడిన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ గౌరవాధ్యక్షుడు బగాది వాసు, కార్యదర్శి పద్మాలోచన, కోశాధికారి వి.శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు సుంకు గోపీనాథ్, ఉదయ్‌కుమార్, జాను, దువ్వాడ లక్ష్మీనారాయణ, భాస్కర్, రామ్‌జీ, విక్రమ్, ఈశ్వరరావు, కిరణ్, బాబ్జీ పాల్గొన్నారు.


అచ్చెన్న సమక్షంలో టీడీపీలో చేరిన మలగాం పంచాయతీ వాసులు

వైసీపీ నుంచి టీడీపీలోకి..

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 19: ఎన్నికలు సమీపిస్తున్న వేళ.. వైసీపీ నుంచి టీడీపీలోకి వలసలు పెరుగుతున్నాయి. సోమవారం కోటబొమ్మాళి మండలం నిమ్మాడలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు సమక్షంలో సంతబొమ్మాళి మండలానికి చెందిన 50కిపైగా కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరాయి. మలగాం పంచాయతీ ఉప సర్పంచ్ కంది లచ్చయ్య, ఆరో వార్డు నెంబర్ జమ్మాన మల్లేష్, కంది అప్పారావు, శ్రీను, రట్టి రామ్మూర్తి, రమేష్, అప్పారావు, కంది అప్పన్న, రాజు, మండలయ్య, సాయి, రట్టి సాయి, గన్నవరపు శాంతారావు, రట్టి సోమేష్, అప్పన్న, పాపారావు, వట్టి సంతోష్‌కుమార్, కంది సురేష్, దుర్గ, రట్టి పెరుమాళ్ళు, కొర్లాన జడ్డయ్య, వడ్డి కృష్ణ, సూరాడ ఆదినారాయణ, నల్ల చిన్నారావు, నుత్తు మహేష్, కంది మండలయ్య, సింహాచలం, అప్పన్న, రవి తదితరులు టీడీపీలో చేరారు. బోరుభద్ర పంచాయతీ గొదలాం గ్రామానికి చెందిన మామిడి అప్పయ్య, సార కృష్ణ, దుర్గారావు, తవుడు, పాలిన ఆదినారాయణ, కూన అప్పన్న, పాలిన మల్లేష్, నవరయ్య కూడా టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వైసీపీ పాలనతో విసిగిపోయామని.. అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ అచ్చెన్న కావున.. తామంతా టీడీపీలో చేరామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మలగాం మాజీ సర్పంచ్ బుచ్చ మురళీకృష్ణ పాల్గొన్నారు.

కృష్ణదాస్‌కు టికెట్ ఇచ్చారో..!

- పరిణామాలు మారిపోతాయంతే!
- నరసన్నపేట ఎమ్మెల్యేకు అసమ్మతి సెగ


మాట్లాడుతున్న సారవకోట ఎంపీపీ చిన్నాల కూర్మినాయుడు

నరసన్నపేట, ఫిబ్రవరి 19: నరసన్నపేట ఎమ్మెల్యే కృష్ణదాస్‌కు సొంతపార్టీ నేతల నుంచే అసమ్మతి సెగ తగిలింది. కృష్ణదాస్‌కు మళ్లీ టికెట్ ఇస్తే.. నియోజకవర్గంలో రాజకీయ పరిణామాలు మార్చేందుకు తామంతా సిద్ధంగా ఉన్నామని సారవకోట ఎంపీపీ చిన్నాల కూర్మినాయుడు, జలుమూరు జడ్పీటీసీ ప్రతినిధి మెండ రాంబాబు, పోలాకి మాజీ ఎంపీపీ తమ్మినేని భూషణరావు అన్నారు. సోమవారం నరసన్నపేటలోని ఒక కళ్యాణ మండపంలో కృష్ణదాస్ వ్యతిరేకవర్గం నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో కృష్ణదాస్‌కు, ఆయన కుటుంబ సభ్యులకు కాకుండా ఇంకెవరికైనా టికెట్ ఇవ్వాలని కోరారు. 'గతంలో కృష్ణదాస్ గెలుపు కోసం మేము కృషి చేయగా.. గెలిచిన తర్వాత మాకు అన్యాయం చేశారు. ఎన్నికల హామీలను నెరవేర్చడంలో విఫలమయ్యారు' అని వెలమ కార్పొరేషన్ ఛైర్మన్ ప్రతినిధి పంగ బావాజీ నాయుడు అన్నారు. వైసీపీ అభ్యర్థిగా కృష్ణదాస్ పోటీచేస్తే సారవకోట మండలంలో 30 మంది నామినేషన్లు వేసేందుకు సిద్ధంగా ఉన్నారని ఆదివాసీ సంక్షేమసంఘ నాయకుడు వాబ యోగిశ్వరరావు పేర్కొన్నారు. కృష్ణదాస్‌లో మంచి నటుడు ఉన్నారని, బయటకే కనిపించే అమాయకుడు కాదని.. నియోజకవర్గంలో అన్నీ పనులు ఆయన కన్నుసన్నల్లోనే జరుగుతున్నాయని జలుమూరు జడ్పీటీసీ ప్రతినిధి మెండ రాంబాబు అన్నారు. కృష్ణదాస్‌ను బరిలో దింపితే వైసీపీకి ఓటమి తప్పదని సారవకోట ఎంపీపీ చిన్నాల కూర్మినాయుడు స్పష్టం చేశారు. వైసీపీ అభ్యర్థిగా ఇతర వ్యక్తులకు టికెట్ కేటాయించాలని డీసీసీబీ మాజీ అధ్యక్షుడు డోల జగన్ కోరారు. కార్యక్రమంలో ముద్దాడ బాలభూపాలనాయుడు, కిల్లి లక్ష్మణరావు, మురళీ, మద్దు కృష్ణ, సంపతిరావు రామన్న, చిన్నాల వెంకట్, కత్తిరి అప్పలనాయుడు, జలుమూరు, నరసన్నపేట, సారవకోట, పోలాకి మండలాల నుంచి సుమారు 200మంది సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు కలెక్టరేట్ వద్ద ఉద్యోగుల ధర్నా

- విజయవంతం చేయాలని జేఏసీ పిలుపు

అరసవల్లి, ఫిబ్రవరి 19: ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఏపీ ఎన్జీవో, గెజిటెడ్ అధికారుల అసోసియేషన్ రాష్ట్ర సహాధ్యక్షుడు చౌదరి పురుషోత్తంనాయుడు, జేఏసీ జిల్లా ఛైర్మన్ హనుమంతు సాయిరాం ఆరోపించారు. ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా మంగళవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించనున్నట్టు వెల్లడించారు. రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం శ్రీకాకుళంలో వివిధ ప్రభుత్వ కార్యాలయాలను సందర్శించి ఉద్యోగులను ధర్నాకు సమాయత్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ తీరుతో ఉద్యోగ వర్గాలు చాలా అసంతృప్తితో ఉన్నాయని పేర్కొన్నారు. సమస్యల పరిష్కారమే లక్ష్యంగా చేపట్టనున్న ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏపీ ఎన్జీవో ప్రతినిధులు కంట జయరాం, బడగల పూర్ణచంద్రరావు, కె.సోమేశ్వరరావు, బొత్స శ్రీనివాసరావు, నవీన్, ఉమామహేశ్వరరావు, కె.లక్ష్మణరావు పాల్గొన్నారు.


ఉద్యోగులతో మాట్లాడుతున్న పురుషోత్తం నాయుడు

తుపాకులతో వచ్చి.. భారీ చోరీ

- 44 కేజీల వెండి ఆభరణాలు అపహరణ


దుకాణాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ శృతి

సరుబుజ్జిలి, ఫిబ్రవరి 19: సరుబుజ్జిలిలోని శ్రీలక్ష్మీ జ్యూయలరీ షాప్‌లో ఆదివారం రాత్రి భారీ చోరీ జరిగింది. 44 కేజీల వెండి ఆభరణాలతోపాటు రూ.10వేల నగదు మాయమైంది. దీంతో బాధితులు లబోదిబోమంటూ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. దర్యాప్తు కొనసాగుతోంది. ఇందుకు సంబంధించి పోలీసులు, బాధితుడు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. సరుబుజ్జిలి జంక్షన్‌లో బొడ్డేపల్లి హరిబాబు శ్రీలక్ష్మీ జ్యూయలరీ షాపు నిర్వహిస్తున్నాడు. శనివారం రాత్రి దుకాణానికి తాళాలు వేసి ఆయన ఇంటికెళ్లిపోయాడు. ఆదివారం షాపు తెరవలేదు. సోమవారం ఉదయం దుకాణం వద్దకు వచ్చి చూడగా వెండి ఆభరణాలు, డబ్బులు కనిపించకపోవడంతో అవాక్కయ్యాడు. సుమారు 44 కేజీల వెండి ఆభరణాలు, రూ.10వేల నగదు దోపిడీ అయినట్టు గుర్తించాడు. దీనిపై సోమవారం ఉదయం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో ఆమదాలవలస సీఐ జి.దివాకర్ యాదవ్, స్థానిక ఎస్ఐ బి.నిహార్ ఘటన స్థలం వద్దకు చేరుకున్నారు. జ్యూయలరీ షాప్‌తోపాటు పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరా పుటేజీలు పరిశీలించారు. జ్యూయలరీ షాపు వెనుక భాగం నుంచి గుర్తుతెలియని వ్యక్తులు మాస్కులు వేసుకుని చొరబడి ఆభరణాలు, డబ్బులు దోచుకున్నారని, వారు చిన్న తుపాకులతో వచ్చారని పోలీసులు గుర్తించారు. అలాగే శ్రీకాకుళం నుంచి ప్రత్యేక క్లూస్‌టీమ్ కూడా దుకాణం వద్దకు చేరుకుని వేలిముద్రలు సేకరించింది. శ్రీకాకుళం డీఎస్పీ వై.శృతి.. షాపు యాజమాని నుంచి వివరాలు సేకరించారు. పోలీసు జాగిలాలతో కూడా పరిశోధించారు. పూర్తిస్థాయి దర్యాప్తు చేపట్టి.. నిందితులను పట్టుకుంటామని పోలీసులు తెలిపారు. ఇదిలా ఉండగా ఈ చోరీ ఘటనతో మండల ప్రజలు ఉలిక్కిపడ్డారు. గతంలో ఎన్నడూ ఇటువంటి చోరీ జరగలేదని, తుపాకులతో దుండగులు రావడంపై ఆందోళన చెందుతున్నారు. పోలీసులు తమకు రక్షణ కల్పించేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్లు పూర్తిచేయాలి

- కలెక్టర్ మన్‌జీర్ జిలానీ సమూన్


మాట్లాడుతున్న కలెక్టర్ మన్‌జీర్ జిలానీ సమూన్

కలెక్టరేట్, ఫిబ్రవరి 19: ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్లు సత్వరమే పూర్తి చేయాలని కలెక్టర్ మన్‌జీర్ జిలానీ సమూన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జేసీ ఎం.నవీన్‌తో కలిసి తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, నోడల్ అధికారులు, సచివాలయ సిబ్బందితో ఆయన మాట్లాడారు. 'గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందికి అవగాహన కల్పించి రిజిస్ట్రేషన్లు వేగవంతం చేయాలి. 4,500 రిజిస్ట్రేషన్లు పూర్తి కాలేదు. మూడురోజుల్లో వాటిని పూర్తిచేయాల'ని పలాస ఆర్డీవో భరత్ నాయక్‌ను కలెక్టర్ ఆదేశించారు. పలాస అర్బన్, రూరల్‌లో ఎన్ని రిజిస్ట్రేషన్లు ఉన్నాయి?, ఎంతమంది డిజిటల్ అసిస్టెంట్లు అవసరమో తెలియజేయాలన్నారు. అదనపు టీంలు ఏర్పాటు చేయాలని, అత్యధికంగా అర్బన్ మండలాల్లో పెండింగ్‌లో ఉన్న రిజిస్ట్రేషన్లకు సంబంధించి ఎంపీడీవోల సమన్వయంతో తక్షణమే పూర్తిచేయాలని స్పష్టం చేశారు.

- జేసీ ఎం.నవీన్ మాట్లాడుతూ జిల్లాలో 27,600 రిజిస్ట్రేషన్లు పూర్తయ్యాయని, 2167 డాక్యుమెంట్లు సరిగా లేకపోవడంతో తిరస్కరించామని తెలిపారు. మండలాల వారీగా వివరాలను తెలియజేశారు. లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని, కోర్టు కేసుల్లో ఉన్నవాటిని పక్కన పెట్టి మిగిలిన రిజిస్ట్రేషన్లు పూర్తి చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న రీసర్వేను మండలాల వారీగా సమీక్షించి పూర్తి చేయాలని ఆదేశించారు.
- జిల్లాకు 5,711,691 ఆరోగ్యశ్రీ హెల్త్ కార్డులు రాగా, 4,45,725 పంపిణీ చేశామని డీఎంహెచ్‌వో బి.మీనాక్షి తెలిపారు. మిగిలిన కార్డుల పంపిణీకి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే ఎన్నికలకు సంబంధించి ఫారం 6, 7, 8లు పూర్తి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో వేంకటేశ్వరరావు, డీసీవో నగేష్, సీపీవో లక్ష్మీప్రసన్న, బీసీ సంక్షేమాధికారి అనూరాధ, బీసీ కార్పొరేషన్ ఈడీ గడ్డెమ్మ, జిల్లా రిజిస్ట్రార్ మన్మథరావు, గ్రామ, వార్డు సచివాలయాల అధికారి వాసుదేవరావు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న గౌతు శిరీష

టీడీపీ సానుభూతిపరుల సంక్షేమ పథకాల రద్దు

- అర్హులకు న్యాయం చేయాలని గౌతు శిరీష డిమాండ్

అరసవల్లి, ఫిబ్రవరి 19: అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందజేస్తున్నామని వైసీపీ నాయకుల ప్రకటనలు ఆచరణకు నోచుకోవడం లేదని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష విమర్శించారు. క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే టీడీపీ సానుభూతిపరుల సంక్షేమ పథకాలను రద్దు చేస్తున్నారని ఆరోపించారు. ఈ మేరకు అర్హులకు న్యాయం చేయాలని కోరుతూ.. సోమవారం శ్రీకాకుళంలోని జడ్పీలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో జేసీ నవీన్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం విలేకరులతో ఆమె మాట్లాడుతూ.. 'వైసీపీ పాలనపై ప్రజలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారు. రానున్న ఎన్నికల్లో జగన్‌కు బుద్ధి చెప్పడం ఖాయం. పలాస నియోజకవర్గంలో ఇటీవల చాలా మంది వైసీపీ నాయకులు, కార్యకర్తలు.. ప్రభుత్వ తీరుతో విసిగి టీడీపీలో చేరారు. ఈ నేపథ్యంలో వైసీపీ నాయకులు వారికి అందాల్సిన సంక్షేమ పథకాలను రద్దు చేసి.. వారిపై వేధింపులకు పాల్పడుతున్నారు. తక్షణమే వీటిపై విచారణ చేసి అర్హులకు న్యాయం చేయా'ని డిమాండ్ చేశారు. వైసీపీ నేతలు భూములు, చెరువులను ఆక్రమించినా అధికారులు స్పందించకపోవడం దారుణమన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకుడు పీరుకట్ల విఠల్ తదితరులు పాల్గొన్నారు.

ఓపీఎస్ అమలు చేసేవరకు ఉద్యమం



ఓపీఎస్ అమలు చేసే వరకు ఉద్యమం ఆగదని యూటీఎఫ్ రాష్ట్ర నాయకుడు గుంట కోదండరావు అన్నారు. హరిపురం హైస్కూల్ ఆవరణలో సోమవారం పోస్టుకార్డు ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం జగన్ సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరిస్తామని హామీనిచ్చి మోసం చేశారని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. అనంతరం వైసీపీ, టీడీపీ, జనసేన, బీజేపీ, కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులకు పోస్టుకార్డులను పంపించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు రమేష్, ఈశ్వరరావు, చంద్రధర్, సార భాస్కరరావు, స్వాతి, హేమలత పాల్గొన్నారు. - హరిపురం

బటన్ నొక్కుడుతో మోసగించిన సీఎంను ఇంటికి పంపుదాం

● టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే అచ్చెన్నాయుడు

టెక్కలి: రాష్ట్రంలో నాలుగున్నరేళ్లుగా సంక్షేమాన్ని గాలికి వదిలి బటన్ నొక్కుతూ ప్రజలను మోసం చేస్తున్న సీఎం జగన్మోహన్‌రెడ్డిని ఇంటికి పంపించాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే కింజరాపు అచ్చె న్నాయుడు అన్నారు. సోమవారం కోటబొమ్మాళి మండలం కోటబొమ్మాళి పంచాయతీ బంజారుపేట తది తర గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు తుంగలో తొక్కి మోస పూరిత హామీలతో కాలం వెలిబుచ్చాడన్నారు. చంద్రబాబు అమలుచేసిన పథ కాలకే పేర్లు మారుస్తూ కొనసాగించారని, అయితే తాము అధికారం వచ్చిన తరు వాత సంక్షేమ పథకాలను రెట్టింపు చేసి అందజేస్తామని హామీ ఇచ్చారు. ప్రతి కార్యకర్త ఒక సైనికులా పనిచేసి టీడీపీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు, పార్టీ మండల అధ్యక్షుడు బోయిన రమేష్, నాయకులు వెలమల కామేశ్వరరావు, విజయలక్ష్మి, తర్ర రామ కృష్ణ, గొండు లక్ష్మణరావు, పూజారి శైలజ, బాడాన రమణమ్మ, వాన లక్ష్మి, దేవాది సింహాద్రి, బెండి అన్నపూర్ణ, నర్సింగరావు, సంబాళ్ల శ్రీనివాస్, కర్రి అప్పా రావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

సైకో పాలనకు చరమగీతం పాడాలి

సంతబొమ్మాళి: రానున్న ఎన్నికల్లో సీఎం జగన్‌రెడ్డి సైకో పాలనకు ప్రజ లు చరమగీతం పాడాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నా యుడు అన్నారు. సోమవారం రాత్రి తోటాడ, నరసాపురం పంచాయతీల్లో పర్యటించా రు. రాష్ట్రంలో చంద్రబాబు, జనసేన నాయకత్వంలో కొత్త ప్రభుత్వం ఏర్ప డనుందని, ప్రజలు కష్టాలు త్వరలోనే తీరనున్నాయన్నారు. రానున్న ఎన్ని కల్లో తెలుగుదేశం పార్టీకి సంపూర్ణ మద్దతు పలకాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్ష, కార్యదర్శులు జీరు భీమారావు, రెడ్డి అప్పన్న, రామ చంద్ర రావు, అట్టాడ భానుప్రకాష్, బెండి అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

వైసీపీ వైఫల్యాలను ప్రజల ముందుంచాలి: కలమట

పాతపట్నం: వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందుంచాలని మాజీ ఎమ్మెల్యే కలమట వెంకట రమణమూర్తి అన్నారు. స్థానిక కార్యాలయంలో టీడీపీ మండల, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జిలతో సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ జనసేన మినీ మేనిఫెస్టో, బాబు సూపర్-6 పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు. ● **కొత్తూరు:** మాత ల గ్రామంలోని క్యాంప్ కార్యాలయంలో కొత్తూరు మండల క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జిలతో సోమవారం మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ మూర్తి సమావేశం నిర్వహించారు. సూపర్ సిక్స్ పథకాలపై ప్రజలకు వివరిం చాలన్నారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి కలమట సాగర్ తదితరులు పాల్గొన్నారు.



పాతపట్నం: మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కలమట రమణ

ఒక్క చాన్స్ పేరుతో రాష్ట్రం సర్వనాశనం: శిరీష



పలాస: ఒక్క చాన్స్ పేరుతో సీఎం జగన్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని టీడీపీ రాష్టర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష అన్నారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరులతో మా ట్లాడుతూ.. సీఎం జగన్ ఒక్క హామీనై నా సక్రమంగా నెరవేర్చారా అని ప్రశ్నిం చారు. ఎన్నికలు వస్తున్నాయని, మళ్లీ మరో చాన్స్ పేరుతో వచ్చే ఆయనకు ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. చట్టాలను తనకు అనుకూలంగా మలుచుకొని ప్రశ్నించే వారిపై తప్పుడు కేసులు బనాయిం చడం తప్ప ప్రజలకు చేసిందేమీ లేదని విమర్శించారు.

మీడియాపై దాడి హేయం

అనంతపురం జిల్లా రాప్తాడు సిద్ధం సభలో ఫొటోలు తీస్తున్న ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్‌పై వైసీపీ నాయ కులు దాడికి పాల్పడడం హేయమైన చర్య అన్నారు. రెండు నెలలు ఆగితే తప్పు చేసిన వారికి తగు రీతిలో సమాధానం చెబుతామని ఆమె స్పష్టం చేశారు. అధికారం ఉంది కదా అని అరాచకాలకు దిగితే రిటర్న్ గిఫ్ట్ తప్పదని, మీడియాపై, ఏబీఎన్ ఫొటోగ్రాఫర్‌పై జరిగిన దాడిని ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు.

సూపర్ సిక్స్‌తో సంక్షేమ పాలన

సారవకోట (జలుమూరు): టీడీపీ ప్రకటించిన సూపర్‌సిక్స్ పథకాలతో సంక్షేమపాలన సాధ్యమౌతుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు కత్తిరి వెంకట రమణ అన్నారు. సోమవారం బద్రి గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. వైసీపీ పాలనలో ప్రజలకు కష్టాలే మిగిలా యన్నారు. టీడీపీ-జనసేన ప్రభుత్వం వచ్చిన తరువాత సామాన్యుల కల నేరవేరుతుందన్నారు. కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కృష్ణదాస్ ఘన కార్యాలతోనే తిరుగుబాటు: బగ్గు

నరసన్నపేట: ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ కుటుంబం చేసిన ఘన కార్యాలతోనే వైసీపీ కార్యకర్తల్లో వ్యతిరేకత ప్రారంభ మైందని మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ.. నిరుద్యోగ సమస్యలను పరిష్కరించేందుకు జమ్ము పంచాయతీ లో టెక్కలిపాడుకు వెళ్లే మార్గంలో సుగర్ ఫ్యాక్టరీ నిర్మాణానికి జమ్ము, గొల్లపేట రైతుల నుంచి భూము లను సేకరిస్తే ప్రభుత్వం మారగానే ఇండస్ట్రి యల్ పార్కు చేయాల్సిన ప్రాంతాన్ని కృష్ణదాస్ కుటుంబ సభ్యులు రియల్ ఎస్టేట్‌గా మార్చి నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం చేశారన్నారు. పట్టణంలో పార్కు స్థలం, చెరువుల ఆక్రమణలతో పాటు ఇసుక అక్రమంగా రవాణా చేస్తున్నారని విమర్శించారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

దాడి అమానుషం

వాస్తవాలను చిత్రీకరించేందుకు వెళ్లిన మీడియాపై ఆంధ్రజ్యోతి ఫొటో గ్రాఫర్ శ్రీకృష్ణపై దాడి అమానుషమని మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమర్తి అన్నారు. ఈ ఘటనను ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు గొద్దు చిట్టిబాబు, శిమ్మ చంద్రశేఖర్, కింజరాపు రామారావు, గొలివి రామారావు, బత్తుల గోపి తదితరులు పాల్గొన్నారు.

సార్వత్రిక ఎన్నికలకు సిద్ధం కండి

పలాస: సార్వత్రిక ఎన్నికలకు సిద్ధం కావాలని టీడీపీ రాష్ట్ర నాయకుడు యార్లగడ్డ వెంకన్న చౌదరి కోరారు. సోమవారం సాయంత్రం పార్టీ కార్యాల యంలో పలాస నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, బూత్‌కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎన్నికల నగారా మోగే సమ యం ఆసన్నమైందని, దీనికి అందరూ సిద్ధం కావాలన్నారు. అన్ని మండలాలు, పలాస-కాశీబుగ్గ మునిసి పాలిటీలో టీడీపీ అనుకూల పవనాలు వీస్తున్నా యని, ఇప్పటికే అనేక మంది వైసీపీ నాయకులు ఆ పార్టీని వీడి టీడీపీలో చేరారన్నారు. వైసీపీ ప్రజావ్యతిరేక విధానాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచిం చారు. కార్యక్రమంలో నాయకులు పీరుకట్ల విఠల్‌రావు, బడ్డ నాగరాజు, సూరాడ మోహనరావు, నవీన్, టంకాల రవిశంకర్‌గుప్తా తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వెంకన్న చౌదరి

వైసీపీని తరిమికొట్టాలి: కళా

ఎచ్చెర్ల: రాష్ట్రంలో అరా చకపాలన సాగిస్తున్న వైసీపీని రానున్న ఎన్నికల్లో తరిమికొట్టాలని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి కిమిడి కళా వెంకటరావు అన్నా రు. సోమవారం జరజాం పంచాయతీ పరిధి తంగివానిపేట, గొలివి వానిపేట, ముద్దాడ పంచాయతీ కోదువానిపేట గ్రామాల్లో శంఖారావం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సూపర్ సిక్స్ కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బెండు మల్లేశ్వరరావు, వావిలపల్లి రామకృష్ణ, నేతలు పైడి ముఖలింగం, అన్నెపు భువనేశ్వరరావు, తంగి మల్లేశ్వరరావు, దుంగ దాలినాయుడు, బోర శ్రీని వాసరావు, మెండ రాజారావు, పైడి అన్నంనాయుడు, కొత్తకోట అమ్మి నాయుడు, సంధ్యా గజపతి, బల్లాడ గోపాలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న కళావెంకటరావు

రానున్నది టీడీపీ ప్రభుత్వమే: లక్ష్మీదేవి

గార: రానున్న ఎన్నికల్లో టీడీపీ, జన సేన విజయం తథ్య మని మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి అన్నా రు. శ్రీకూర్మం పంచా యతీ తండ్యాలపేటలో సోమవారం బాబు ష్యూరిటీ - భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు కైబాడి రాజు, జిల్లా ఎస్సీ విభాగం ప్రధాన కార్యదర్శి గోర సురేష్, మాజీ సర్పంచ్ కోరాడ వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.



తండ్యాలపేటలో బాబు ష్యూరిటీలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి

వైసీపీకి నూకలు చెల్లాయి: రామ్‌మల్లిక్

జి.సిగడాం: అరాచక వైసీపీ ప్రభుత్వానికి నూకలు చెల్లాయని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్‌మల్లిక్ నాయుడు అన్నారు. సోమవారం వాంద్రంగి, చీడిపేట గ్రామాల్లో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీలో భాగంగా సూపర్ సిక్స్ కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కుమరాపు రవికుమార్, టంకాల మహేశ్వరరావు, యండమూరి శ్రీనివాసరావు, గుణాకరరావు, కదిరెళ్ల బుజ్జి, చిత్తిరి అసిరినాయుడు, పైల రామకృష్ణంనాయుడు, కంచరాన సూరన్నాయుడు, బెవర జగన్నాథరావు, మహదాశ్యం చిన్నారావు, బోగాది అప్పలనాయుడు, నక్క మురళి, జక్కం పూడి దాసు తదితరులు పాల్గొన్నారు.



జి.సిగడాం: కరపత్రాలిస్తున్న రామ్‌మల్లిక్ నాయుడు

వంశధార రిజర్వాయర్ పనుల పరిశీలన

హిరమండలం, ఫిబ్రవరి 19: హిరమండలం వద్ద జరుగుతున్న వంశ ధార రిజర్వాయర్ పనులను సోమవారం కలెక్టర్ మన్‌జీర్ జిలానీ సమూన్ పరిశీ లించారు. ఈ సందర్భంగా వంశధార ఈఈ ఏవీ రమణ రిజర్వాయర్, గొట్టా బ్యారేజికి సంబంధించి పూర్తి వివరాలను కలెక్టర్‌కు తెలియజేశా రు. గొట్టా బ్యారేజీ వద్ద నీటి నిల్వ సామర్థ్యం, కుడి, ఎడమ కాలువల ద్వారా సాగవుతున్న పంట భూముల వివరాలు, ఏయే మండలాలకు సాగునీరందుతుంది తదితర వివరాలను కలెక్టర్ వంశధార అధికారులను అడిగి తెలుసు కున్నారు. రిజర్వాయర్ నిర్మాణం వల్ల జిల్లాకు కలిగే ప్రయోజనం, ఇంకా పూర్తి కాకపోవడానికి కారణాలు తెలుసుకున్నారు. రిజర్వాయర్‌కు అనుసం ధానంగా ఏర్పాటుచేసిన ఉద్దానం తాగునీటి ప్రాజెక్టు వివరాలు తెలుసుకున్నారు. తహసీల్దార్ సుధాకర్, ఎంపీడీవో స్వరూపారాణి, డీటీ వెంకటరమణ పాల్గొన్నారు.



పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ సమూన్

ఆంధ్రా-ఒడిశా చెక్‌పోస్టు..

పాతపట్నం: స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో ఉన్న సరిహద్దు చెక్ పోస్టును కలెక్టర్ మన్‌జీర్ జిలానీ సమూన్ సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. విధి నిర్వహణలో ఉన్న సిబ్బందితో మాట్లాడారు. ఎన్నికలు సమీపిస్తున్నందున సరిహద్దు చెక్‌పోస్టు వద్ద వాహనాలను ముమ్మరంగా తనిఖీ చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్ర సరిహద్దు ప్రాంతంలో ఉన్నందున మద్యం, నిషేధిత పొగాకు ఉత్పత్తుల అక్రమ రవా ణా కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

రాష్ట్ర పోటీలకు జిల్లా హ్యాండ్‌బాల్ జట్ల ఎంపిక

టెక్కలి: జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించిన పోటీల్లో సీనియర్స్ పురుషులు, మహిళల జట్లు ఎంపిక చేశారు. 12మంది చొప్పున మహిళలు, పురుషుల విభాగాల్లో ఎంపికలు చేపట్టారు. నంద్యాలలో ఈనెల 23 నుంచి 25 వరకు నిర్వహించనున్న రాష్ట్రస్థాయి 52వ హ్యాండ్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో ఈ జట్లు పాల్గొంటాయని అసోసియేషన్ కార్యనిర్వహణాధికారి బాడాన నారాయణ రావు తెలిపారు.

22న డిగ్రీ కళాశాలలో జాబ్‌మేళా

టెక్కలి: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 22న జవహర్ నాలెడ్జ్ సెంటర్, సెక్యూరిటీ సర్వీసెస్ విజయనగరం సంయుక్తంగా ఉదయం 10గంటలకు జాబ్‌మేళా నిర్వహి స్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ టి.గోవిందమ్మ తెలిపారు. ఈ జాబ్‌మేళాలో పదో తరగతి, ఐటీఐ, ఇంటర్, డిప్లమో, డిగ్రీ పూర్తి చేసిన నిరుద్యోగ యువతీ, యువకులకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన వారు సర్టిఫికేట్లతో హాజరు కావాలని కోరారు.

మాకొద్దీ ప్రసంగాలు బాబోయ్..!

టెక్కలి: పాతపట్నం మండలం కొరసవాడ గ్రామంలో సోమవారం రాష్ట్ర ఉప ముఖ్య మం త్రి బూడి ముత్యాల నాయుడు తాగునీటి పథకానికి శంకు స్థాపన చేశారు. ఆ తరు వాత సభ నిర్వహించారు. అయితే సభ అనే సరికి నాయకుల ప్రసంగాలు కాకుండానే ప్రజలు వెనుదిరి గారు. దీంతో ఖాళీ కుర్చీలు కనిపించాయి. నిర్వాహక ప్రతినిధులు అతికష్ట మ్మీద వారిని మరలా సభా ప్రాంగణానికి తీసుకురావాల్సిన పరిస్థితి ఎదురైంది. ఎమ్మెల్యేలు రెడ్డి శాంతి, ధర్మాన కృష్ణదాస్ మాట్లాడుతుండగా ప్రజలు వెనుదిరిగారు.



ఖాళీగా ఉన్న కుర్చీలు

ఘనంగా శివాజీ మహరాజ్ జయంతి

టెక్కలి: క్షత్రియ కులస్థుల ఆధ్వర్యంలో సోమవారం శివాజీ మహరాజ్ జయంతిని నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ భవసార్ క్షత్రియ సభ సంయుక్త కార్యదర్శి భాస్కరబాబు మాట్లా డుతూ.. శివాజీ సర్వమత సామరస్యానికి హిందూ రాజ్య స్థాపనకు పాటుపడ్డారన్నారు.

ఆర్థిక అక్షరాస్యతా కేంద్రం ప్రారంభం

నందిగాం: నందిగాం ప్రాథమిక పాఠశాల వీధిలో ఏర్పా టుచేసిన ఆర్థిక అక్షరాస్యతా కేంద్రాన్ని సోమవారం పెద్ద తామరాపల్లి ఇండియన్ బ్యాంక్ మేనేజర్ కె.మురళీమోహన్ ప్రారంభించారు. వినియోగదారులకు పూర్తిస్థాయి అవగాహన పెంపొందించి మోసాల నుంచి రక్షించాలని కోరారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

ఒడిశా

పర్లాకిమిడి: గజపతి జిల్లా కాశీనగర్ సమితి సిమాలి గ్రామ సమీపంలోని లక్ష్మీపూర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న పసుపు రెడ్డి భారతి(25) మృతి చెందింది. ప్రమాదానికి సంబంధించి ఆమె తల్లి నిర్మల, పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి... పర్లాకిమిడి నుంచి గుణుపూర్ తన కుటుంబ సభ్యులతో పెళ్లి వేడుకలకు వెళ్లి తిరిగి సోమవారం మధ్యాహ్నం తల్లితో స్కూటీపై వస్తుండగా.. లక్ష్మీపూర్ వద్ద స్కూటీ అదుపుతప్పి పక్కనే ఉన్న చెట్టును ఢీకొంది. దీంతో స్కూటీ నడు పుతున్న మహిళ మృతి చెందగా వెనుక ఉన్న తల్లి తీవ్ర గాయాలైంది. స్థాని కులు పోలీసు లకు ఫిర్యాదు చేశారు. సంఘటనా స్థలానికి చేరుకున్న కాశీనగర్ పోలీసులు మృతురాలి తల్లికి మెరుగైన వైద్యం కోసం పర్లాకిమిడి తరలించారు. పరిస్థితి విషమించగా అక్కడి నుంచి శ్రీకాకుళం తరలించారు. మృతురాలు గజపతి జిల్లా ఆరోగ్యశాఖలో కమ్యూ నిటీ హెల్త్ ఆఫీసర్‌గా విధులు నిర్వర్తిస్తున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పర్లాకిమిడి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

నేడు అరటి గెలల పండుగ

● చెట్లతాండ్రలో భీష్మ ఏకాదశి ఉత్సవాలకు ఏర్పాట్లు

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 19: చెట్లతాండ్ర గ్రామంలోని లక్ష్మీ నృసింహస్వామి ఆలయం భీష్మ ఏకాదశి వేడుకలకు సిద్ధ మైంది. ఈ రోజును వేలాది అరటి గెలలను ఆలయంలో కట్టి స్థానికులు భక్తిని చాటు కుంటుండడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా సోమవారం నుంచి మూడు రోజుల పాటు వివిధ ప్రత్యేక పూజలతో పాటు సాంస్కృ తిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ ఉత్సవాలకు తెలుగు రాష్ట్రాలతో పాటు తెలంగాణ, ఒడిశా, పశ్చిమ బెంగాల్, మధ్యప్రదేశ్, చత్తీస్‌ఘడ్ తదితర రాష్ట్రాల నుంచి భక్తులు తరలివచ్చి స్వామిని దర్శించుకుంటారు. ఈ ఆలయ విశిష్టత గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. సుమారు 150 ఏళ్ల కిందట పరవస్తు అయ్యవారు చెట్లతాండ్ర గ్రామానికి చేరుకున్నారు. అందరితో కలివిడిగా ఉంటూ అందరి సమస్యలను తీరుస్తుండేవారు. ఇక్కడే ఒక ఆశ్రమాన్ని స్థాపించి లక్ష్మీ నృసింహ స్వామిని పూజిస్తూ ఉండేవారు. అయ్యవారు సమాధి అయిన తర్వాత ఆ స్థానంలో పెద్ద మర్రిచెట్టు పుట్టింది. దీంతో అక్కడే స్థానికులు చిన్నపాటి ఆలయాన్ని నిర్మించారు. భీష్మ ఏకాదశి రోజున స్వామిని దర్శించుకుంటే కోరుకున్న కోరికలు నెరవేరుతాయని నమ్మకంతో ఏటా భక్తులు ఈ ఆలయానికి రావడం ఆనవాయితీగా మా రింది. ఈ నేపథ్యంలో భీష్మ ఏకాదశి రోజున 10 వేల వరకు అరటి గెలలను ఆలయంలో కట్టేందుకు వీలుగా కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ప్రత్యేక పూజలతో పాటు వివిధ పౌరాణిక, సాంఘిక నాటకాలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అలాగే ఆలయాన్ని విద్యుద్దీపాలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు.



కల్యాణోత్సవాలు ప్రారంభం

నందిగాం: సుబ్బమ్మపేటలో కొలు వై ఉన్న లక్ష్మీనరసింహస్వామి వారి కల్యాణ మహోత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ప్రతి ఏటా భీష్మ ఏకాదశి నాడు స్వామి వారి కల్యాణం నిర్వహించడం ఆనవా యితీ. ఇందోలో భాగంగా ధర్మకర్త కేకే రంగ నాథాచార్యులు ఆధ్వర్యంలో అర్చకులు కె.రామానుజాచార్యులు పర్యవేక్షణలో సోమవారం విశేష కార్యక్రమాలు నిర్వ హించారు. మంగళవారం ఏకాదశి సందర్భంగా ఉదయం విశేష పూజలు, భక్తులకు దర్శనం, సాయంత్రం కల్యాణం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

భక్తి శ్రద్ధలతో అభయాంజనేయ ప్రతిష్ఠ

టెక్కలి: ముఖలింగాపురం పంచాయతీ దమర గ్రామంలో మహంత్ మదన్‌గోపాల్ దాస్‌జీ మహరాజ్ నేతృత్వంలో సోమవారం అభయాం జనేయ విగ్రహ ప్రతిష్ఠ భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మూడురోజుల పాటు అర్చకులు ప్రసాద్ శతపతి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేసి విగ్రహ ప్రతిష్ఠ అనంతరం భక్తులకు దర్శనం కలిగించారు. అన్నదానం నిర్వహించారు. హరేరామ భజన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో స్థానికులు గుజ్జూరు సత్యం, కవిటి చిన్నడు, జగన్ పాల్గొన్నారు. ● **హరిపురం:** డిమిరియా గ్రామంలో అభయాంజనేయ స్వామి ఆలయ ప్రారంభం, విగ్రహ ప్రతిష్ఠ సోమవారం ఘనంగా నిర్వహించారు. వేద పండితులు అక్కజోస్యుల రమేష్ శర్మ ఆధ్వర్యంలో మంజునాథ శర్మ, రాం ప్రసాద్, ప్రశాంత్ శర్మ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామంలో 11 రోజులుగా మాలధారణ దీక్షలను విరమించారు. కార్యక్రమంలో ఆలయ స్థల దాత సీర సంతోష్‌తో పాటు భక్తులు పాల్గొన్నారు.

రేపు విద్యుత్ సరఫరాలో అంతరాయం

సంతబొమ్మాళి: బోరుభద్ర సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామా లకు బుధవారం విద్యుత్ సరఫరాలో అంత రాయం కలుగుతుందని ట్రాన్స్‌కో ఏఈ శివకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. పిన్నింటిపేట సబ్ స్టేషన్‌లో ఎస్ఎస్ బే-ఎక్స్‌టెన్షన్ కారణంగా బుధవారం ఉదయం 9 గంటల నుంచి సాయం త్రం 6 గంటల వరకు విద్యుత్ నిలుపుదల చేస్తున్నామన్నారు. ● **పోలాకి:** పిన్నింటి పేట విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు బుధ వారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని ఏఈ విశ్వేశ్వరరావు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి సాయం త్రం 6 గంటల వర కు విద్యుత్ సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా గుప్పెడుపేట, గుల్లవానిపేట, జోగంపేట, కంబాల వానిపేట, రేగుపాడు, బార్జి పాడు, బెల మర, ప్రియాగ్రహారం, పాలవలస, దువ్వవలస, వీరయ్యపేట, గాతల వలస పరపతివానిపేటల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

నేడు అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

మందస: మందస మాజీ ఉద్యోగుల సమావేశ మందిరంలో మంగళవారం అంతర్జాతీయభాషా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు గిడుగు రామమూర్తి తెలుగుభాష, జానపద కళాపీఠం అధ్యక్షులు బద్రి కూర్మారావు ఒక ప్రకటనలో తెలిపారు. ● **పలాసరూరల్:** స్థానిక జనజాగృతి సాహితీ సంస్కృతీ సమాఖ్య ఆధ్వర్యంలో బుధ వారం అంతర్జాతీయ భాషా దినోత్సవాన్ని పలాస ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు వ్యవస్థాపక అధ్యక్షుడు కృష్ణమూర్తి తెలిపారు.

జీవోలు మార్ఫింగ్ చేసి తప్పుడు ప్రచారం

● వైసీపీ సోషల్‌మీడియాపై చర్యలు తీసుకోవాలని టీడీపీ ఫిర్యాదు

పలాస: జీవోలు మార్ఫింగ్ చేసి వైసీపీ సోషల్‌మీడియాలో కొంతమంది తెలుగుదేశం నాయకులపై దుష్ప్రచారం చేస్తున్నారని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పలాస, వజ్రపుకొత్తూరు మండలాల టీడీపీ నాయకులు కోరారు. ఈ మేరకు సోమవారం రాత్రి కాశీబుగ్గ ఎస్ఐ పారినాయుడుకు ఫిర్యాదు చేశా రు. తెలుగుయువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుల్లోజుల శశిభూషణ్ పేరుతో ఉన్న ఫిర్యాదు కాపీని అందించారు. 2016లో నువ్వలరేవు- మంచి నీళ్లపేట బ్రిడ్జికి జీవో 366 నెంబరుతో అప్పటి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని, దీన్ని మార్ఫిడి చేసి వైసీపీ సోషల్‌మీడియా దీనిపై తమ నాయకులు ఇచ్చిన ప్రెజెంటేషన్‌ను తప్పు పడుతూ లేని జీవోలను చూపించి అసత్య ప్రచారానికి పాల్పడ్డారని ఆరోపించారు. దీనికి సంబంధించిన సోషల్ మీడియా క్లిప్పింగ్‌లను జతపరుస్తు వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఫిర్యాదు చేసిన వారిలో నాయకులు బడ్డ నాగరాజు, సప్ప నవీన్, బి.శశి భూషణరావు, మరడ దుర్యోధన తదితరులున్నారు.



ఎస్ఐ పారినాయుడుకు ఫిర్యాదు చేస్తున్న టీడీపీ నాయకులు

శివారు ప్రాంతాలకు వంశధార నీరు

వజ్రపుకొత్తూరు: వంశధార నీటిని శివారు భూములకు అందించేందుకు ప్రత్యామ్నాయ చర్యలు చేపడుతున్నట్లు మంత్రి అప్పలరాజు అన్నారు. పల్లిసారథి, చినవంక, డోకుల పాడు, నగరంపల్లి పంచాయతీల్లోని సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ సబ్ సెంటర్లను సోమవారం ప్రారం భించారు. కార్యక్రమంలో ఎంపీపీ నీలవేణి, సర్పంచ్‌లు బత్తిన కుసుమ, దువ్వాడ పద్మావతి, వడ్డి కరుణకుమార్, పీఏసీఎస్ చైర్మన్ దువ్వాడ మధుకేశవరావు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

ఈదులవలస(పోలాకి): ఈదులవలస, తలసముద్రం, కొల్లివలస, రాళ్లపాడు, సంతలక్ష్మీపురం, కొత్త రేవు, బెలమర, పల్లిపేట, రహిమాన్‌పురం, వనవిష్ణుపురం గ్రామాల్లో చేపట్టిన పలు అభివృద్ధి పనుల్లో ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ సోమ వారం పాల్గొన్నారు. సచివాలయాలు, ఆర్‌బీకే, హెల్త్‌సెంటర్, సచివాలయ భవ నాలను ప్రారంభించారు. డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, జడ్పీటీసీ కృష్ణచైతన్య పాల్గొన్నారు.

వ్యవసాయ క్షేత్ర సందర్శన

నందిగాం: పెద్దతామరాపల్లి ఆదర్శ పాఠశాల విద్యార్థు లు సోమవారం వ్యవసాయ క్షేత్రంలోని పంటల ను పరిశీ లించారు. హెచ్ఎం కె.పున్నయ్య ఆధ్వర్యంలో స్థానికంగా సాగు చేస్తున్న రాగులు, తెట్టంగి తదితర పంటలపై అవగా హన కలిగించారు. కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్లు వేగవంతం చేయండి: ఆర్డీవో

పలాస: రామకృష్ణాపురం, తర్లాకోట గ్రామాల్లో ప్రభుత్వం ఇచ్చిన జగనన్న కాలనీ ఇళ్లస్థలాల రిజిస్ట్రేషన్ల ప్రక్రియను వేగవంతం చేయాలని ఆర్డీవో భరత్‌నాయక్ ఆదేశించారు. ఈ మేరకు సోమ వారం సాయంత్రం మునిసిపల్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. కమిషనర్ టి.నాగేంద్రకుమార్, తహసీల్దార్ ఎస్‌వీవీఎస్.నాయుడు, ఎంపీడీవో వైకుంఠరావు తదితరులుపాల్గొన్నారు.

ఇంటిపన్ను వసూలు లక్ష్యం చేరుకోవాలి

పలాసరూరల్: గ్రామాల్లో ఇంటి పన్ను లక్ష్యాన్ని చేరు కోవాలని డీఎల్పీవో ఐవీ రమణ, ఎంపీడీవో మెట్ట వైకుంఠ రావు ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమ వారం పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహిం చారు. ఇంటి పన్నులను ఆన్‌లైన్ విధానంలో వసూలు చేయాలని, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విశ్వకర్మ పథ కాన్ని అమలు చేయాలన్నారు.

గుండెపోటుతో కళాకారుడి మృతి


బాబూరావు (ఫైల్)

ఎల్ఎన్ పేట: కోవిలాం పంచాయతీ బోరమాంబపురం గ్రామానికి చెందిన హార్మోనియం కళాకారుడు చెన్నబోయిన బాబూరావు (68) గుండెపోటుతో ఆదివారం అర్ధరాత్రి మృతి చెందారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు.. రణస్థలం సమీప గ్రామంలో జరిగిన బుర్రకథకు హార్మోనియంతో సహకరిస్తున్న బాబూరావు గుండెపోటుకు గురై కుప్పకూలిపోయారు. వెంటనే సహచర కళాకారులు వైద్యసేవలందించేందుకు సమీపంలో ఆసుపత్రికి తీసుకువెళ్లగా అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు తెలిపారు. బాబూరావుకి భార్య కుమార్తె ఉన్నారు. కుమార్తెకు వివాహమైంది.

అనారోగ్యంతో పంచాయతీ కార్యదర్శి..


సుదర్శనరావు(ఫైల్)

పలాస: గ్రేడ్-1 పంచాయతీ కార్యదర్శి బొడ్డేపల్లి సుదర్శనరావు(58) సోమవారం మృతి చెందారు. ఆయన అనకాపల్లి జిల్లా మాకవరంపాలెం పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్నారు. ఈయన పలాస మండలం బ్రాహ్మణతర్లా, అమలకుడియా, బంటుకొత్తూరు. టెక్కలిపట్నం, లొద్దభద్ర, కవిటి మండలం జగతి తదితర పంచాయతీల్లో కార్యదర్శిగా పని చేశారు. కాగా సుదర్శనరావు భార్య నీలవేణి టెక్కలి జిల్లా కేంద్రాసుపత్రిలో నర్సింగ్ సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్నారు. ఈయన కుటుంబం పలాసలో నివాసిస్తున్నారు. సుదర్శనరావు మృతిపై మునిసిపల్ చైర్మన్ బళ్ల గిరిబాబు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

రైలు పట్టాలపై గుర్తు తెలియని మృతదేహం

వజ్రపుకొత్తూరు: జాడుపల్లి-ఇచ్ఛాపురం మధ్య రైల్వేట్రాక్‌పై గుర్తు తెలియని మృతదేహం సోమవారం సాయంత్రం గురించినట్లు రైల్వే ఎస్ఐ షరీఫ్ చెప్పారు. 20 నుంచి 25 మధ్య వయసు కలిగిన యువకుడి మృతదేహంగా పేర్కొన్నారు. పసుపు టీషర్టు ధరించి ఉన్నాడన్నారు. మరిన్ని వివరాలకు పలాస రైల్వే పోలీసులకు సంప్రదించాలని సూచించారు.

సారా ప్యాకెట్లు స్వాధీనం

ఇచ్ఛాపురం: ఒడిసా సారా ప్యాకెట్లను ఇచ్ఛాపురం మార్కెట్ జంక్షన్ వద్ద ఓ వ్యక్తి అమ్ముతుండగా పట్టుబడినట్టు పట్టణ ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు. నవరాశి బుసాని అనే వ్యక్తిని 40 ఒడిసా సారా ప్యాకెట్లు అమ్ముతున్నట్టు గుర్తించి, అతడిని అదుపులోకి తీసుకున్నట్టు ఆయన తెలిపారు.

గూడ్స్ రైలులో మంటలు


మంటలు అదుపుచేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

వజ్రపుకొత్తూరు: పూండి రైల్వే స్టేషన్ వద్ద గూడ్స్ రైలులో ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. రైల్వే, అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తమై మంటలు ఆర్పడంతో ప్రమాదం తప్పింది. రైల్వే అధికారులు, స్థానికులు అందించిన వివరాలిలా ఉన్నాయి.. ఆదివారం రాత్రి సుమారు 10.40 గంటల సమయంలో పలాస నుంచి బొగ్గు లోడ్‌తో ఉన్న గూడ్స్‌రైలు బయలు దేరి పూండి రైల్వే స్టేషన్ చేరుకోనే సమయానికి రైలు బోగీల నుంచి మంటలు రావడంతో రైలును పూండి స్టేషన్‌లో నిలుపుదల చేసి కాశీబుగ్గ అగ్నిమాపకదళానికి సమాచారం అందించారు. వారు ఆర్పీఎఫ్ సిబ్బంది సహాయంతో మంటలు అదుపు చేయడంతో ప్రమాదం తప్పింది. ఈ గూడ్స్ రైలు సోమవారం ఉదయం ఆరున్నర గంటలకు బయలదేరి విశాఖపట్నం వైపు వెళ్లింది. అగ్నిప్రమాదంలో ఎటువంటి నష్టం వాటిల్లలేదని రైల్వే అధికారులు చెప్పారు. కాగా వాతా వరణంలో వేడి పెరగడం వల్ల ఇలాంటి ఘటనలు జరుగుతుంటాయన్నారు.

సిద్ధార్థ్‌రాయ్ చిత్రాన్ని ఆదరించండి


ఆదిత్యుని సన్నిధిలో చిత్ర బృందం

శ్రీకాకుళం క్రైం: ఓ యువకుడి జీవితంలో ప్రేమ, ఆ తర్వాత వచ్చే మార్పులతో ఎలా ఎదిగాడనే సందేశాత్మకమైన చిత్రం సిద్ధార్థ్ రాయ్ అని, ఈ చిత్రాన్ని ప్రేక్షకులంతా చూసి ఆదరించాలని కథానాయకుడు దీపక్ సరోజ్ కోరారు. స్థానిక ఓ ప్రైవేట్ హోటళ్ల సోమవారం నిర్వహించిన విలేఖరుల సమావేశంలో చిత్ర యూనిట్ మాట్లాడారు. హీరో దీపక్ మాట్లాడుతూ.. తన తల్లిదండ్రులది శ్రీకాకుళం జిల్లాయేనని, బాల నటుడిగా 40కి పైగా చిత్రాల్లో నటించానని తెలిపారు. వి.యశస్వి దర్శకత్వంలో విహాన్, విహిన్ క్రియేషన్స్‌లో తెరకెక్కిన ఈ చిత్రం ఈ నెల 23న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేస్తున్నామన్నారు. హీరోయిన్ తన్వినేగి మాట్లాడుతూ.. ఎంతో కష్టపడి ఈ చిత్రాన్ని నిర్మించామని ప్రేక్షకులు ఆదరించి ఆశీర్వదించాలన్నారు. మరో హీరోయిన్ కీర్తన మాట్లాడుతూ.. ఈ చిత్రంలో తొలిసారిగా ఇద్దరు తెలుగమ్మాయిలు కథానాయికలుగా నటించామని అందరూ మెచ్చేలా నేటి తరానికి దగ్గరగా ఈ చిత్రాన్ని దర్శకుడు తెరకెక్కించారని వివరించారు. ట్రైలర్ మంచి విజయాన్ని సాధించిందన్నారు.

ఆదిత్యుని దర్శించుకున్న చిత్ర బృందం

అరసవల్లి: ఆరోగ్యప్రదాత అరసవల్లి సూర్యనారాయణ స్వామివారిని సోమవారం 'సిద్దార్థ రాయ్' చిత్ర బృందం దర్శించుకున్నారు. వీరికి ఆలయ అర్చకులు స్వాగతం పలికి వేదమంత్రాలతో ఆశీర్వదించారు. వారికి స్వామివారి ప్రసాదాలను ఆలయ జూనియర్ అసిస్టెంట్ బీఎస్ చక్రవర్తి అందజేశారు. కార్యక్రమంలో బద్రి, శ్రీను, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

20,21 తేదీల్లో నియామకాలకు ఇంటర్వ్యూలు

ఎచ్చెర్ల: కేవీవీ ప్రాజెక్ట్ (హైదరాబాద్)లో ఉద్యోగాల నియామకానికి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యూనివర్సిటీలో ఈ నెల 20, 21 తేదీల్లో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్టు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బిడ్డిక అడ్డయ్య సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మౌలిక సదుపాయలు, నిర్మాణ రంగంలో సుదీర్ఘ అనుభవం ఉన్న ఈ కంపెనీలో ఉద్యోగాలకు వర్సిటీ ఇప్పటికే పేర్కొన్న వెబ్‌సైట్‌లో 365 మంది విద్యార్థులు తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకున్నారన్నారు. బీఏ, బీకాం, బీబీఎం చదివిన విద్యార్థులకు ఈ నెల 20న, బీఎస్సీ చదివిన విద్యార్థులకు ఈ నెల 21తేదీన ఇంటర్వ్యూలు ఉంటాయని చెప్పారు. నిర్దేశించిన తేదీల్లో అభ్యర్థులు ఉదయం 9 గంటలకు అభ్యర్థులు హాజరుకావాలన్నారు. రాత, మౌఖిక పరీక్షల ఆధారంగా ఎంపికలు జరుగుతాయన్నారు. ఎంపికైనవారికి గ్రాడ్యూటీ ట్రైనీలుగా నియమించి, మొదటి సంవత్సరం రూ.2.4 లక్షలు అందజేస్తారన్నారు. రెండో సంవత్సరం ఎగ్జిక్యూటివ్‌గా పదోన్నతి కల్పించి రూ.3.3 లక్షలు అందజేస్తారని చెప్పారు. ఎంపికైన అభ్యర్థులు దేశంలో ఎక్కడైనా పనిచేయాల్సి ఉంటుందని, ఉచిత భోజన, వసతి కల్పిస్తారన్నారు.

ఎస్పీ స్పందనకు 34 అర్జీలు

శ్రీకాకుళం క్రైం: జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందనకు 34 వినతులు వచ్చాయి. వీటిలో ఆస్తి తగాదాలపై ఎనిమిది, కుటుంబ కలహాలపై ఆరు, చీటింగ్‌పై మూడు, పాత తగాదాలపై 10, ఇతర తగాదాలపై ఏడు వినతులు ఉన్నాయి. ఈ వినతులను ఏఎస్పీ ప్రేమ్ కాజల్ స్వీకరించి బాధితులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఆయా స్టేషన్ల ఇన్‌చార్జీలతో టెలీకాన్ఫరెన్స్ వచ్చిన వినతులపై దర్యాప్తు చేసి నివేదికలివ్వాలని ఆదేశించారు.

ఆక్రమణలు అడ్డుకోండి

ఇచ్ఛాపురం: పట్టణ పరిధిలో గల సురంగిరాజా మైదానానికి సంబంధించిన స్థలాన్ని కొంతమంది ఆక్రమణలు గురిచేస్తున్నారు. ఆక్రమణలను అడ్డుకోవాలని క్రీడాకారులు, వాకర్స్ మున్సిపల్ కమిషనర్ ఎన్.రమేష్‌కు తహసీల్దార్ గురుప్రసాద్‌కు కోరారు. ఈ మేరకు సోమవారం మున్సిపల్, తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమంలో వినతి పత్రాలు అందజేశారు. మైదానానికి క్రీడాకారులు వెళ్లే రహదారిని ఆక్రమించుకోవడంతో క్రీడాకారులు మైదానంలోకి వెళ్లడానికి వీలుండదు. పరిశీలించి ఆక్రమణలు అడ్డుకోవాలని కోరారు. కార్యక్రమంలో క్రీడాకారులు కె.పాపారావు, ఢిల్లీ, చిరంజీవి, బాబ్జీ, బత్తుల వెంకటరమణ, చిన్న, బాబ్జీ, ఉప్పాడ బలరాం, సోహైల్ లోహిదాస్ పాల్గొన్నారు.

అభివృద్ధి ఎవరిదో? విధ్వంసం ఎవరిదో? తేల్చుకుందాం

- బూటకపు ప్రసంగాలు కాదు.. బహిరంగ చర్చకు రావాలి
- టీడీపీ జిల్లా అధ్యక్షుడు కూన రవికుమార్


మాట్లాడుతున్న టీడీపీ జిల్లా అధ్యక్షుడు కూన రవికుమార్

అరసవల్లి: అభివృద్ధి ఎవరిదో? విధ్వంసం ఎవరిదో? తేల్చుకునేందుకు ముఖ్యమంత్రి జగన్ బహిరంగ చర్చకు రావాలని టీడీపీ జిల్లా అధ్యక్షుడు కూన రవికుమార్ పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ రెక్కలు విరిచేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. రూ.10 ఇచ్చి రూ.100 దోచుకున్న జగన్‌రెడ్డి సంక్షేమం గురించి చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రంలో ఏ మూల చూసినా విధ్వంసం కనిపిస్తోందన్నారు. రాప్తాడు సభ విజయవంతం అయి ఉంటే జగన్‌రెడ్డి రౌడీ గ్యాంగ్ వార్తలు కవర్ చేసే మీడియా సిబ్బందిపై దాడులు ఎందుకు చేశారని ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సబ్ ప్లాన్ నిధులు లక్ష కోట్ల రూపాయలు దారి మళ్లించిన జగన్‌పై పేదలు యుద్ధానికి సిద్ధంగా ఉన్నారన్నారు. జగన్‌రెడ్డి అసమర్థ పాలన వలన రాష్ట్ర తలసరి ఆదాయం తెలంగాణతో పోల్చితే 44శాతం తక్కువగా ఉందన్నారు. రాష్ట్రంలో అక్రమ కేసులు, అధికార దుర్వినియోగం తప్ప జగన్ సాధించింది ఏంటని ప్రశ్నించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పీఎంజే బాబు, బొనిగి భాస్కరరావు, రాష్ట్ర రైతుసంఘం ప్రధాన కార్యదర్శి సింతు సుధాకర్, రాష్ట్ర తెలుకల బీసీ సాధికార సమితి డైరెక్టర్ కొమ్మనాపల్లి వెంకటం నామరాజు, రాష్ట్ర జంగ మ సాదికార సమితి డైరెక్టర్ విభూది సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

మీడియాపై దాడి దుర్మార్గం


మాట్లాడుతున్న గుండ లక్ష్మీదేవి

అరసవల్లి: జగన్‌రెడ్డి తన పరిపాలనను ప్రజా సదన్ కూల్చివేతతో ప్రారంభించాడని, ఈ ఐదేళ్ల పాలన కూడా దోచుకోవడం, దాచుకోవడంతోనే సాగిందని, ప్రజలు విసిగిపోయి ఉన్నారని, మాజీ ఎమ్మెల్యే, శ్రీకాకుళం నియోకవర్గ టీడీపీ ఇన్‌చార్జి గుండ లక్ష్మీదేవి అన్నారు. సోమవారం అరసవల్లిలోని తమ స్వగృహంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. రాప్తాడు బహిరంగ సభలో జగన్ చెప్పిన అబద్ధాలపై బహిరంగ చర్చకు రావాలని డిమాండ్ చేశారు. ప్రజలు, దళితులు, బీసీలు అన్ని వర్గాల వారు బాధలు పడుతున్నారు. చివరకు వైసీపీ నాయకులు మీడియాపై దాడులకు పాల్పడడం దుర్మార్గమన్నారు. మీడియాపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కార్యక్రమంలో టీడీపీ నగర అధ్యక్షుడు మాదారపు వెంకటేష్ పాల్గొన్నారు.

ఫొటోగ్రాఫర్ పై దాడి హేయం

గార: అనంతపురంలో ఆదివారం జరిగిన బహిరంగ సభలో 'ఆంధ్రజ్యోతి' స్టాఫ్ ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై వైసీపీ మూకలదాడి హేయమైన చర్య అని ఈ ఘటన వల్ల పత్రిక స్వేచ్ఛకు భంగం కలిగించేలా ఉందని టీడీపీ మండల నాయకులు, గార పంచాయతీ మాజీ సర్పంచ్ బడగల వెంకట అప్పారావు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఘటన రాష్ట్రంలో అరాచకపాలన ఎలా ఉందో తెలుస్తోందని, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రతీ ఒక్కరూ ఖండించాలన్నారు.

వైసీపీ నేతల పైశాచికానందం

పలాస: రాప్తాడులో జరిగిన సీఎం సిద్ధం సభలో విధి నిర్వహణలో ఉన్న ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై వైసీపీ గూండాలు దాడి చేసి పైశాచికానందం పొందారని, దీనిని ఖండిస్తున్నట్లు జనసేన పలాస ఇన్‌చార్జి దుర్గారావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఫొటో జర్నలిస్టుపై దాడి హేయమని ఆలిండియా మున్సిపల్ శానిటేషన్ వర్కర్స్ ఫెడరేషన్ నాయకుడు శ్రీనివాసరావు ఒక ప్రకటనలో అన్నారు. దాడికి పాల్పడిన వైసీపీ గూండాలను తక్షణం అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

అరాచక పాలన

నరసన్నపేట: రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని, దీనికి తార్కాణమే రాప్తాడులో ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై జరిగిన దాడి అని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు నేతింటి నీలం రాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజాస్వామ్యానికి మూలస్తంభమైన మీడియా ప్రతినిధులపై వైసీపీ మూకలు దాడి చేయడం దుర్మార్గమని, దీనిని ప్రజలు, ప్రజాసంఘాలు, ప్రజాతంత్రవాదులు ఖండించా లని కోరారు.

దాడులు సరికాదు

ఆమదాలవలస: అనంతపురం జిల్లా రాప్తాడులో సిద్ధం బహిరంగ సభలో ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్‌పై దాడి దుర్మార్గమని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సనపల అన్నాజీరావు అన్నారు. విలేకరులతో సోమవారం మాట్లాడారు. పత్రికా రంగాన్ని అధికారంలో ఉన్న వారు గౌరవించే సంప్రదాయాన్ని పాటించకుండా దాడులు చేయడం సరికాదన్నారు.

దాడి అమానుషం

ఇచ్ఛాపురం: అనంతపురం రాప్తాడులో జరిగిన సిద్ధం బహిరంగ సభలో ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై వైసీపీ మూకలు దాడి చేయడం దుర్మార్గమని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్టు టీడీపీ పట్టణ అధ్యక్షుడు కాళ్ల ధర్మారావు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సమాజంలో విలేకరులకే రక్షణ లేనప్పుడు సామాన్యులు పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసు కోవచ్చన్నారు. వైసీపీ నాయకులు చేసిన దాడి హేమ మైన చర్య అన్నారు. దాడిచేసిన వైసీపీ నాయకులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని అన్నారు.

దాడి దారుణం


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కలమట

పాతపట్నం: రాప్తాడు సిద్ధం సభలో వైసీపీ నాయకులు మీడియాపై, ఆంధ్రజ్యోతి ఫొటో జర్నలిస్టు శ్రీకృష్ణపై దాడి చేయడం దారుణమని మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణమూర్తి అన్నారు. సోమవారం ఆయన స్థానిక కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వం వందల కోట్లు వెచ్చించి అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ సిద్ధం సభలను నిర్వహిస్తోందని విమర్శించారు. సభలకు ప్రజాదరణ కరువవుతుండడంతో వైసీపీ నాయకులు మీడియా సిబ్బందిపై దాడులకు పాల్పడుతున్నారన్నారు. ఇటువంటి దాడులను ప్రతిఒక్కరూ ఖండిచాలని కోరారు.

ఫ్యాన్ రెక్కలు విరిచేందుకు ప్రజలు సిద్ధం

- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు కిమిడి కళావెంకటరావు


మాట్లాడుతున్న కిమిడి కళావెంకటరావు

ఎచ్చెర్ల: రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ రెక్కలు విరిచి మడతపెట్టి బంగాళాఖాతంలో కలిపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి కిమిడి కళావెంకటరావు అన్నారు. ఎచ్చెర్లలోని నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో సోమవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఒక్కచాన్సు అంటూ సీఎం జగన్‌రెడ్డి రాష్ట్రంలో విధ్వంస పాలన సాగించారన్నారు. ఎవరిది స్వర్ణయుగమో, ఎవరిది రాతియుగమో ప్రజలకు తెలుసన్నారు. రాయలసీమలోని 52 నియోజకవర్గాల్లో ప్రయాణికులను ఇబ్బందిపెట్టి ఆర్టీసీ బస్సుల్లో జనాన్ని బలవంతంగా రాప్తాడు సభకు లాక్కెళ్లారన్నారు. ఓటమి భయంతోనే జగన్, 77 మంది శాసనసభ్యులను మడతపెట్టాడని, మిగిలిన వాళ్లను 50 రోజుల్లో జనం మడతపెడతారన్నారు. వందల కోట్లు ఖర్చు చేస్తూ.. అధికార దుర్వినియోగంతో సిద్ధం అంటూ సభలు నిర్వహిస్తున్నారని ఆరోపించారు.

29లోగా లైఫ్ సర్టిఫికెట్స్ అందించాలి

రణస్థలం: పెన్షనర్లు లైఫ్ సర్టిఫికెట్స్ ఈనెల 29వ తేదీలోగా ట్రెజరీ కార్యాలయంలో అందించాలని ఆ సంఘ నాయకుడు మహంతి రమణ తెలిపారు. ఆధార్ కార్డు, ఓటీపీ కోసం మొబైల్ తీసుకుని వెళ్లాలని స్పష్టం చేశారు. పూర్తి వివరాలకు 94402 08295 సంప్రదించాలన్నారు.

తల్లిదండ్రుల ఫిర్యాదుపై విచారణ

ఆమదాలవలస: పట్టణంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో తలెత్తిన పలు సమస్యలపై తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సోమవారం ఎంఈవో జి.రాజేంద్ర ప్రసాద్ విచారణ చేపట్టారు. పాఠశాలలోని సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడి ప్రవర్తనపై విసిగిచెందిన విద్యార్థుల తల్లిదండ్రులు ప్రిన్సిపాల్‌కు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు విషయం సోషల్ మీడియాలో చక్కెర్లు కొట్టడంతో సమాచారం తెలుసుకొని ఎంఈవో సోమవారం ఆ పాఠశాలకు వెళ్లి విచారణ చేపట్టారు. అయితే అప్పటికే ఆ ఉపాధ్యాయుడిని విధులు నుంచి తొలగిస్తున్నట్టు ప్రిన్సిపాల్ స్పష్టం చేశారు. దీంతో ఎంఈవోతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు సంతృప్తి వ్యక్తం చేశారు.

'జగన్‌రెడ్డి అబద్ధాలు ప్రజలు నమ్మరు'

పొందూరు: మేనిఫెస్టోలో ఉన్న హామీల్లో 99 శాతం అమలు చేశామని ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి చెబుతున్న అబద్ధాలను రాష్ట్రప్రజలు నమ్మేస్థితిలో లేరని ఆమదాలవలస నియోజకవర్గం టీడీపీ బీసీ సెల్ అధ్యక్షుడు, గోరింట మాజీ సర్పంచ్ చింతాడ వాసుదేవరావు అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రధానహామీల్లో సీపీఎస్ రద్దు, మద్యపాన నిషేధం, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ, ప్రతీ జనవరిలో ఉద్యోగ క్యాలెండర్, మెగా డీఎస్సీ వంటి హామీలు ఎప్పుడు అమలు చేశారని ప్రశ్నించారు. జగన్‌రెడ్డి నైజాన్ని రాష్ట్రప్రజలు గుర్తించారని, రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.

చారిత్రక రచన 'హర్షవల్లి'

శ్రీకాకుళం క్రైం: అరసవల్లి సూర్యనారాయణ స్వామి దేవస్థానం ప్రపంచ వ్యాప్తంగా ప్రాముఖ్యత సంతరించుకుంటుందని మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. అయితే ఈ ఆలయ చరిత్ర, సంస్కృతులకు సంబంధించిన సమగ్రమైన రచన ఏదీ రాలేదని, తన కోరిక మేరకు వామపక్ష భావాలు గల సీనియర్ పాత్రికేయులు నల్లి ధర్మారావు హర్షవల్లి పేరుతో ఈ గ్రంధాన్ని తీసుకురావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ మేరకు సోమవారం మంత్రి తన క్యాంపు కార్యాలయంలో ఈ రచనను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కళింగాంధ్ర సాంస్కృతిక సంస్థ అధ్యక్షుడు గురుగుబెల్లి లోకనాథం, ఎస్ఎస్ఆర్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ సూర శ్రీనివాసరావు, అరసవిల్లి పాలక మండలి సభ్యులు మండవిల్లి రవి, డీకే చారిటబుల్ ట్రస్టు చైర్మన్ దుప్పల రవీంద్ర పాల్గొన్నారు.

నేడు ఆలయ వార్షికోత్సవం

ఎచ్చెర్ల: కుశాలపురంలోని దుర్గా మహేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవాన్ని మంగళవారం నిర్వహించనున్నారు. ప్రతి ఏటా భీష్మ ఏకాదశి రోజున ఆలయ వార్షికోత్సవాన్ని నిర్వహిస్తున్నట్టు ఆలయ ధర్మకర్త కంచరాపు రాజారావు తెలిపారు. ఇందులో భాగంగా వేకువజామున నుంచే వివిధ ద్రవ్యాలతో అభిషేకాలు, అలంకరణ, అర్చన, నైవేద్యం పూజలు, హోమాలు జరుగుతాయని చెప్పారు. అధిక సంఖ్యలో భక్తులు పూజల్లో పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించాలని కోరారు.

చంద్రపతిరావు కుటుంబానికి పరామర్శ

శ్రీకాకుళం క్రైం: బీసీ సంఘ నేత పిట్టా చంద్రపతి రావు కుటుంబ సభ్యులను సోమవారం మంత్రి ధర్మాన ప్రసా దరావు పరామర్శించారు. ఇటీవల చంద్రపతిరావు మృతి చెందడంతో ఆ కుటుంబ సభ్యులను నారాయణమ్మ, పిల్లలు వివేక్ చక్రవర్తి, సమజ్ఞలతో మాట్లాడారు. మంత్రితోపాటు అతని కుటుంబ సభ్యులను వివిధ సంఘాల నేతలు డీపీ దేవ్, బాడాన దేవభూషన్‌రావు, అమీరుల్లా బేగ్, గంజి ఎజ్రా, వి.రాజులు, పసగాడ రామకృష్ణ, పాపా రావు, డిల్లీరావు, సీతమ్మ ముందుగా చంద్రపతి రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

విగ్రహం ఏర్పాటుకు విరాళం

రణస్థలం: లావేరు మండలంలోని గుమ్మడాం పంచాయతీ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేయనున్న అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటకు టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిమిడి రామ్‌మల్లిక్‌నాయుడు సోమవారం రూ.25 వేలు సాయం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత సామజిక కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావడం చాలా ఆనందంగా ఉందన్నారు. యువత చేపట్టిన సామాజిక కార్యక్రమాలకు తనవంతు ప్రోత్సాహం ఉంటుందన్నారు.

నిత్యాన్నదానానికి రూ.లక్ష వితరణ

అరసవలి/ శ్రీకాకుళం అర్బన్: అరసవిల్లి సూర్యనారాయణ స్వామి ఆలయంలో నిర్వహించే నిత్యాన్నదానానికి మంత్రి ధర్మాన అదనపు పీఎస్ కావలిపాటి రవిశంకర్ తన తల్లి కృష్ణవేణి పేరిట రూ.లక్ష విరాళంగా ఇచ్చారు. ఈ మేరకు సోమవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో ధర్మాన చేతుల మీదుగా చెక్కును ఆలయ పాలకమండలి సభ్యుడు మండవిల్లి రవికి అందజేశారు.

- గార: ప్రసిద్ధ శ్రీకూర్మ క్షేత్రంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకం నిర్వహణకు నరసన్నపేటకు చెందిన దాతలు పొట్నూరు కృష్ణారావు, మాధురి దంపతులు రూ.50,116 విరాళాన్ని సోమవారం ఆలయ ఈవో గురునాథరావుకు అందజేశారు.

ఉత్తేజంతో పనిచేయాలి

- కాంగ్రెస్ పార్టీ జిల్లా పరిశీలకుల పిలుపు


సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

అరసవల్లి: రానున్న ఎన్నికల్లో పార్టీ శ్రేణులు ఉత్తేజంతో పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ శ్రీకాకుళం జిల్లా పరిశీలకులు మీసాల సుబ్బన్న, డోల శ్రీనివాసరావు, గుత్తుల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక ఇందిరా విజ్ఞాన్ భవన్‌లో జరిగిన అసెంబ్లీ నియోజకవర్గాల కోఆర్డినేషన్ కమిటీ సభ్యుల, నాయకుల సమీక్షలో పాల్గొని మాట్లాడారు. పార్టీ విధానాన్ని ప్రజల్లో తీసుకువెళ్లాలన్నారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో జగన్‌రెడ్డి ప్రభుత్వాల నియంతృత్వ పరిపాలనకు వ్యతిరేకంగా ప్రజలను సమాయత్తం చేయాలని కోరారు. డీసీసీ అధ్యక్షుడు పేడాడ పరమేశ్వరరావు మాట్లాడుతూ.. జిల్లాలో 30 మండలాలకు పార్టీ అధ్యక్షులతోపాటు బూత్ స్థాయి, పంచాయతీ స్థాయి అధ్యక్షులను నియమించామన్నారు. సమావేశంలో పీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బొడ్డేపల్లి సత్యవతి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు పైడి నాగభూషణరావు, అంబటి కృష్ణ, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రెల్ల సురేష్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు కోత మధుసూధనరావు, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కె.లక్ష్మి, జిల్లా అధ్యక్షురాలు శైలజ, టి.శాంతారావు, కె.వెంకటరావు, మంత్రి నర్సింహమూర్తి పాల్గొన్నారు.

అర్జీల పరిష్కారంలో అలసత్వం చేయొద్దు

కలెక్టరేట్: స్పందనలో వచ్చిన అర్జీల పరిష్కారంలో అలసత్వం చేయొద్దని తావు లేదని, నిర్దీత సమయంలోగా అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కారం చూపాలని సంబంధిత అధికారులను జేసీ నవీన్ ఆదేశించారు. సోమవారం స్థానిక జడ్పీ కార్యాలయంలో నిర్వహించిన స్పందనలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన వారి నుంచి ఆయన అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ.. అర్జీల పరిష్కారంలో అత్యంత శ్రద్ధ వహించాలని, సరైన కారణాలు చూపాలని సూచించారు. వినతుల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ జయదేవి, జడ్పీ సీఈవో వెంకటేశ్వర్లు, డీఎంహెచ్‌వో బి.మీనాక్షి, ఇరిగేషన్ ఎస్ఈ డోల తిరుమలరావు, ఏపీసీ సర్వశిక్ష అబియాన్ జయప్రకాష్, డ్వామా పీడీ చిట్టిరాజు, డీఈవో వేంకటేశ్వరరావు, గృహనిర్మాణ శాఖ గణపతిరావు, ఇతర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పింఛన్ కోసం వేడుకోలు..

పొందూరు: అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని ప్రభుత్వం చెబుతున్నా.. ఆచరణలో మాత్రం అమలు కావడంలేదు. మండలం తండ్యాం గ్రామానికి చెందిన ముగడ హరిబాబు వికలాంగ పింఛన్‌కు అన్ని అర్హతలున్నా మంజూరు కావడం లేదు. పింఛన్ మంజూరు చేయాలని ఈ మేరకు సోమవారం కలెక్టర్ స్పందనలో వేడుకున్నాడు. ఇప్పటికైనా అధికారులు స్పందించి హరిబాబుకు వికలాంగ పింఛన్ మంజూరు చేయాలని వారు కోరుతున్నారు.

భక్తులకు ఇబ్బంది లేకుండా చర్యలు


సూచనలిస్తున్న దేవదాయ శాఖ సహాయ కమిషనర్ ప్రసాద్ పట్నాయక్

గార: ప్రసిద్ధ శ్వేతగిరిపై ఈ నెల 20న జరుగుతున్న యాత్రకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని దేవదాయ శాఖ సహాయ కమిషనర్ ప్రసాద్ పట్నాయక్ అన్నారు. సోమవారం ఉదయం ఆయన శ్వేతగిరి యాత్ర ఏర్పాట్లపై ట్రస్ట్ బోర్డు చైర్మన్ సుగ్గు మధురెడ్డితో కలిసి పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఈ యాత్రకు వేలాదిగా భక్తులు తరలి రానున్నందున కొం డమీద స్వామి దర్శనం వద్ద భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. వేకువ జామున జరిగే స్వామివారి క్షీరాభిషేకం కూడా ప్రశాంతంగా జరిగేందుకు వంశధార నదిలో చక్రస్నానం, కల్యాణోత్సవం సక్రంగా జరిగేలా చూసుకోవాలన్నారు. తొలుత స్వామి వారిని దర్శించుకున్నారు.

వ్యాసరచన పోటీలు

ఇచ్ఛాపురం: స్థానిక ఓ ప్రైవేట్ పాఠశాలలో రైల్వే డివిజనల్ మేనేజర్ ప్రమోద్ పర్యవేక్షణలో విద్యార్థులకు వికసిత్ భారత్, వికసిత్ రైల్వే అనే అంశాలపై 6 నుంచి 9వ తరగతి విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. సోమవారం పాఠశాలలో నిర్వహించిన ఈ పోటీల్లో 300మంది విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

శ్రీకాకుళం క్రైం: ప్రతీ ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని డీటీసీ ఎ.చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా సోమవారం పెద్దపాడు రోడ్డులో డీటీసీ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. రామలక్ష్మణ కూడలి వరకు చేసి మానవ హారం చేపట్టారు. ఎంవీఐలు పీవీ రంగనాథ రావు, ఆర్టీఓ విజయ్ కుమార్, ఏవో ఎస్.శ్రీరామ్ రాజు, ఆటో మొబైల్ డీలర్స్ పాల్గొన్నారు.

టీడీపీలో 20 కుటుంబాల చేరిక


పార్టీలోకి ఆహ్వానిస్తున్న కూన రవికుమార్

పొందూరు: రాపాక గ్రామానికి చెందిన 20 రజక కుటుంబాలు టీడీపీ జిల్లా అధ్యక్షుడు కూన రవికుమార్ సమక్షంలో మండల తెలుగుయువత అధ్యక్షుడు ఖండాపు శ్రీను ఆధ్వర్యంలో 20 కుటుంబాలకు చెందిన 50 మంది టీడీపీలో చేరారు. శ్రీకాకుళంలోని రవికుమార్ కార్యాలయం వద్ద టీడీపీ కండువా కప్పుకున్నారు. రానున్న ఎన్నికలలో పార్టీ విజయానికి కృషిచేయాలని రవికుమార్ పిలుపునిచ్చారు. వీరితో పాటు నాయకులు కొంచాడ బుజ్జి, పైడి వాసు పాల్గొన్నారు.

కాళింగ కార్పొరేషన్ చైర్మన్‌గా తోలాపివాసి


బాధ్యతలు చేపడుతున్న రామారావు

పొందూరు: కాళింగ కార్పొరేషన్ చైర్మన్‌గా తోలాపి గ్రామానికి చెందిన దుంపల రామారావు (లక్ష్మణరావు) సోమవారం నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం సోమవారం జీవో విడుదల చేసింది. ఇంతవరకు ఈ పదవిలో ఉన్న పేరాడ తిలక్‌ను శ్రీకాకుళం పార్లమెంట్ వైసీపీ ఇన్‌చార్జిగా నియమితులు కావడంతో ఆ స్థానంలో రామారావును ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు సోమవారం విజయవాడలో గల బీసీ కార్పొరేషన్ కార్యాలయంలో జాయింట్ డైరెక్టర్ ఉమాదేవి కార్పొరేషన్ చైర్మన్‌గా రామారావుతో ప్రమాణస్వీకారం చేయించారు. కాగా ఈ పదవికి ఎంపిక చేసిన ముఖ్యమంత్రి జగన్‌కు, స్పీకర్ తమ్మినేనికి కృతజ్ఞతలు ఆయన తెలిపారు. ఈయన ఎంపికపై వైసీపీ మండల అధ్యక్షుడు రమేష్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బి.దామోదరరావు, ఐహెచ్ఆర్ఐ రాష్ట్ర అధ్యక్షుడు పప్పల రామ్మోహన్, బి.ప్రతాప్, తోలాపి గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

ఆక్రమణకు పాల్పడితే కఠిన చర్యలు

పొందూరు: ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ ఎం.పాల్‌కిరణ్ హెచ్చరించారు. మండల కేంద్రంలో 192 సర్వే నెంబరులో ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలపై వచ్చిన ఫిర్యాదు మేరకు తహసీల్దార్ ఆదేశాలతో సోమవారం రెవెన్యూ, సర్వే సిబ్బంది సర్వే నిర్వహించారు. సామాజిక భవనానికి, అంగన్‌వాడీ కేంద్రానికి పిల్లల ఆటస్థలానికి ఎస్సీ కుటుంబాల ఇళ్ల పట్టాలకు ఈ సర్వే నెంబరులో ఎస్సీ కార్పొరేషన్ భూసేకరణ చేసిందని ఈ స్థలంలో ఎటువంటి పట్టాలు ఉన్నా పత్రాలతో తహసీల్దార్ ముందు హాజరుకావాలని ఆర్ఐ రాధ, సర్వేయర్ తమ్మయ్యస్వామి ఆక్రమణదారులకు సూచించారు. మా వద్ద అన్ని పత్రాలు ఉన్నాయని, అందుకే నిర్మాణాలు చేస్తున్నామని ఆక్రమణదారులు అధికారులకు తెలిపారు.

కాంగ్రెస్ ఎన్నికల ఇన్‌చార్జిగా నాగభూషణ్

పొందూరు: రానున్న ఎన్నికల్లో భాగంగా విజయనగరం జిల్లా కాంగ్రెస్ ఎన్నికల ఇన్‌చార్జిగా పీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పైడి నాగభూషణ్ నియమితులయ్యారు. కింతలి గ్రామానికి చెందిన పైడి నాగభూషన్ మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీలో ఉంటూ సేవలందిస్తున్నారు. ప్రస్తుత అధికార పార్టీ నుంచి పార్టీలోకి ఆహ్వానం అందినా కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగినందుకు గుర్తింపుగా ఈ బాధ్యతలు పార్టీ అధిష్ఠానం అప్పగించింది. తనను ఎన్నికల ఇన్‌చార్జిగా నియమించినందుకు పీసీ అధ్యక్షురాలు షర్మిలకు కృతజ్ఞతలు తెలిపారు.

జయమ్మ స్మారక సభను విజయవంతం చేయండి

శ్రీకాకుళంక్రైం: వీరోచిత పోరాటంతో ధీరవనితగా నిలిచిన జయమ్మ బాటలో నడవటమే నిజమైన నివాళలని పలు ప్రజా సంఘాల నాయకులు అన్నారు. జయమ్మ నాలుగో వర్ధంతి సందర్భంగా న్యూ డెమోక్రసీ జిల్లా కమిటీ నిర్వహిస్తున్న వారం రోజుల స్మారక దినాల్లో భాగంగా రెండో రోజు సోమవారం రాగోలు, బావాజీపేట, గట్టుముడిపేట, కూటికుప్పలవానిపేట గ్రామాల్లో నిర్వహించిన ప్రచారంలో పలువురు ప్రజా సంఘ నేతలు పాల్గొని మాట్లాడారు. ఈ నెల 22న శ్రీకాకుళం నగరంలోని ఎన్జీవో హోమ్‌లో నిర్వహిస్తున్న జయమ్మ స్మారక సభలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టులో మెడికల్ క్యాంప్

ఇచ్ఛాపురం: పురుషోత్తపురం ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టులో సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. సోంపేట ఆరోగ్యవరం వైద్యులు లారీ డ్రైవర్లు, క్లీనర్లకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో చెక్‌పోస్టు ఎంవీఐ వెంకటరావు, ఏఎంవీఐ యుగంధరప్రసాద్, వైద్యులు పి.ఉషారాణి, జె.హేమలత, క్యాంప్ కోఆర్డినేటర్ రామకృష్ణ పాల్గొన్నారు.